# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 119 గుంటూరు, శుక్రవారం 09- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349





### మాదకద్రవ్యాల అక్రమ రవాణా.. ఇద్దరు భారతీయులకు

## మరణశిక్ష..

**ఇంటర్నెట్ డెస్క్:** కువైట్ చట్టాల ప్రకారం.. డ్రగ్స్ సరఫరా, హత్య, అత్యాచారాల వంటి కేసుల్లో శిక్షలు చాలా కఠినంగా ఉంటాయి. ఇటీవల కాలంలో డ్రగ్స్ మాఫియాపై యుద్ధం ప్రకటించింది కువైట్ ప్రభుత్వం. విమానాశ్రయాలు, ప్రయాణ సమయంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని తనిఖీలు చేస్తున్నారు. కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఆదేశాల మేరకు కైఫాన్, షువైఖ్ ప్రాంతాల్లో ఎక్కువగా నిఘా పెట్టారు అధికారులు. పక్కా సమాచారం రావడంతో ఇద్దరు భారతీయులను తాజాగా అదుపులోకి తీసుకున్నారు.ఆ ఇద్దరి నుంచి 14 కిలోల హెరాయిన్, 8 కిలోల మెథంఫెటమైన్ స్వాధీనం చేసుకున్నారు అధికా రులు. పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటంతో వీరికి మరణ శిక్ష ఖరారు చేస్తూ సంచలన తీర్పు నిచ్చింది అక్కడి కోర్టు. కొంత కాలంగా వీరిద్దరూ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాలతో సంబంధాలు కలిగి ఉండటమే కాకుండా.. కువైట్ లో పెద్దఎత్తున డ్రగ్స్ సప్లై చేస్తున్నట్లు ఆరోపణలు రుజువయ్యాయి. కువైట్‌లో మాదకద్రవ్యాలను పూర్తిగా రూపుమాపే క్రమంలో మానవ హక్కుల సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ, దేశ భద్రత దృష్ట్యా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని అక్కడి ప్రభుత్వం వాదిస్తోంది.

# ఏపీ కేబినెట్ భేటీ...

## పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చ



**అమరావతి, జనవరి 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఇవాళ(గురువారం) ఏపీ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చర్చిస్తున్నారు. దాదాపు 38కు పైగా అజెండా అంశాలపై మంత్రివర్గ సమావేశంలో సీఎం మాట్లాడుతున్నారు. ఏపీ లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటు ఆమోదం తెలపనుంది. ఎంఎస్ఎంఈ పరిధిలో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. దాదాపు రూ.200కోట్లతో 45 ఎంఎస్ఎంఈ కామన్ ఫెసిలిటీ కేంద్రాల ద్వారా వచ్చే ఐదేళ్లలో 500మందికి ఉపాధి కల్పనే లక్ష్యంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అమలు చేయనుంది. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో తీసుకున్న నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది.

**ఎక్సైజ్ ట్యాక్స్‌పై చర్చ...**

బార్లలో అదనపు రీటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ఉపసంహరణపై మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది కేబినెట్. మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రువరీలు ఏర్పాటుకు సంబంధించి మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. గ్రామీణ ప్రాంతాల్లో జల్‌జీవన్ ద్వారా నీటి సరఫరాకు రూ.5వేల కోట్ల రుణం పొందేందుకు ప్రభుత్వ గ్యారెంటీకి ఆమోదం తెలపనుంది మంత్రివర్గం. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళిలో కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ఆమోదించనుంది. ఒకటో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు పాఠశాల కిట్‌ల పంపిణీకి రూ. 944.53కోట్లను పరిపాలన అనుమతులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది.

**విద్యుత్ ప్రాజెక్టులపై...**

ఏపీలోని వివిధ ప్రాంతాల్లో సంప్రదాయేతర ఇంధన, విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుకు ఆమోదం తెలపనుంది. సీఆర్డీయే అథరిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదించనుంది. వివిధ సంస్థల భూకేటాయిం పులకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఐపీబీ సిఫారసులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది. పయనీర్ క్లీన్ ఆంప్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 55.47 ఎకరాల భూమి కేటాయింపుపై ఓ నిర్ణయం తీసుకోనుంది. చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం మానేంద్రం గ్రామంలో ప్రాజెక్టుపై చర్చించనున్నారు. హంసాఉ3 (చీ+) ట్రైనర్ విమానాల తయారీ, ఎమ్మార్వో, ఫ్లైట్ ట్రైనింగ్ స్కూల్ ఏర్పాటుపై మాట్లాడనున్నారు.

**ఏవియేషన్ రంగంపై చర్చ..**

ఆంధ్రప్రదేశ్‌లో ఏవియేషన్ రంగానికి పెద్ద ఊతం ఇచ్చేలా రాధిక వెజిటబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు 64.67 ఎకరాల భూమి కేటాయిం

2లో



## కోడలిపై మామ కత్తితో దాడి

**జనవరి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మచిలీపట్నంలో కుటుంబ కలహాల నేపథ్యంలో కోడలిపై మామ దాడి చేయడం గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. పరాసుపేటకు చెందిన ఆకూరి నాగశ్వేతపై ఆమె మామ సోమరాజు గురువారం కత్తితో దాడి చేశాడు. నాగశ్వేత మరియు ఆమె భర్త వెంకన్న కొంతకాలంగా వేర్వేరుగా ఉంటున్నారు. కుటుంబ కలహాల కారణంగా జరిగిన ఈ దాడిలో నిందితుడు పరారీలో ఉన్నాడు. తీవ్రంగా గాయపడ్డ శ్వేతను వెంటనే ++ఎకి తరలించారు. పోలీస్ స్టేషన్ ఎదురుగా జరిగిన ఈ ఘటన స్థానికుల్లో భయభీతిని కలిగించింది.



### జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా

## అమరావతి ఆగదు

**అమరావతి, జనవరి 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతి నిర్మాణం ఆగబోదని, వైసీపీ అధినేత జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అది సాధ్యం కాదని పురపాలక శాఖ మంత్రి పొంగురు నారాయణ స్పష్టం చేశారు. అమరావతిపై జగన్‌కు పూర్తి అవగాహన లేదని, మిడిమిడి జ్ఞానంతో అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడా రు.నదీ గర్భంలో నిర్మాణాలు చేపడుతున్నామంటూ జగన్ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి ఖండించారు. నదీ గర్భానికి, నదీ బేసిన్‌కు మధ్య ఉన్న తేడాను కూడా జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులు రెండో విడత భూసమీక రణకు స్వచ్ఛందంగా ముందుకు వస్తుండటం చూసి ఓర్వలేకే జగన్ అసూయతో అవాస్తవాలు మాట్లాడుతున్నారని నారాయణ ఆరోపించారు.ఏ

2లో

## మంత్రి పార్థసారథి ఘాటు విమర్శలు!



రాజధాని అమరావతి విషయంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న తీరుపై రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అమరావతి ప్రాంతంపై జగన్ మరోసారి విషం చిమ్ముతున్నారని, పదేపదే తప్పుడు ప్రచారాలు చేయడం ఆయన నైజమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మరియు అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు అమరావతి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి మద్దతు తెలుపుతుంటే, జగన్ మాత్రం ఇంకా సందేహాలు వ్యక్తం చేయడం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. అమరావతి ప్రాశస్త్యం ప్రపంచానికి తెలుస్తుంటే, జగన్‌కు మాత్రం అది అర్థం కాకపోవడం వెనుక రాజకీయ కుట్ర ఉందని మంత్రి ఆరోపించారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత అమరావతి విషయంలో తప్పుడు నిర్ణయం తీసుకున్నామని, ప్రజల నాడిని అర్థం చేసుకోలేకపోయానని జగన్ అంగీకరించిన విషయాన్ని మంత్రి పార్థసారథి గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు మళ్ళీ పాత ధోరణిలోనే ముఖ్యమంత్రి ఎక్కడ కూర్చుంటే అదే రాజధాని అని మాట్లాడటం ఆయన ద్వంద్వ వైఖరిని సూచిస్తోందని మండిపడ్డారు. రాజధాని నదీ గర్భంలో ఉందంటూ పనికిరాని సాకులు చెబుతున్నారని, అధికారం కోల్పోయినా ఆయనలో మార్పు రాలేదని పార్థసారథి

### మంత్రులకు లోకేష్

## కీలక సూచనలు



**అమరావతి, జనవరి 08 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ మంత్రులతో మంత్రి లోకేష్ అల్పాహార విందు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి పలు కీలక సూచనలు చేశారు. జగన్‌లా ప్రజల్ని భయపెట్టడం, బెదిరించడం, దౌర్జన్యాలకు పాల్పడటం వంటివి టీడీపీ సంస్కృతి కాదని స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఎంత మేర సేవ చేశామన్నదే మన అజెండా కావాలని తెలిపారు. అభివృద్ధి – సంక్షమం

2లో



## చట్టాలు రాతిపై

### చెక్కిన శిల్పాలు కావు.

**రాజమండ్రి, జనవరి 08 క్రైమ్ కౌంటర్ న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ–జీ రామ్ జీ)పై బీజేపీ రాజమండ్రి

2లో

### సెలవులకు వెళ్లే వారిని హెచ్చరించిన జిల్లా ఎస్పీ

**జనవరి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సంక్రాంతి సెలవుల్లో ప్రజలు తమ ఇళ్లకు తాళం వేసి విహార యాత్రలకు, స్వగ్రామాలకు వెళ్లే సమయంలో దొంగలు ఇళ్లను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉందని బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ జిల్లా ప్రజలను హెచ్చరించారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో లేదా ఇతర



2లో

# 'అమరావతి-ఆవకాయ ఉత్సవాలు

## ప్రారంభించిన సీఎం చంద్రబాబు

అమరావతి: విజయవాడలో ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అమరావతి–ఆవకాయ్' ఈరోజు (గురువారం) ప్రారంభమైంది. జనవరి 8 నుంచి 10 వరకు జరిగే ఈ ఉత్సవంలో సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే ముఖ్య ఉద్దేశ్యం. అమరావతి–ఆవకాయ్ ఉత్సవాల్లో యూరోపియన్ యూనియన్ ఎక్స్ లెన్సీ అంబాసిడర్ హెర్వ్ టెలిఫిన్ తోపాటు మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు బొండా ఉమా, వసంత కృష్ణప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, ఐఏఎస్ అజయ్ జైన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హెర్వ్ టెలిఫిన్ మాట్లాడుతూ.. 'అమరావతి–ఆవకాయ్ ఉత్సవాల ఏర్పాట్లు చాలా అద్భుతంగా ఉన్నాయి. కళాకారుల నృత్యాలు, కృష్ణమ్మకు హారతి ఇవ్వడం మంచి అనుభూతి కలిగించాయి. భారతదేశం, యూరప్ దేశాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటీవల కొన్ని కీలకమైన అంశాలలో ఇరుదేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. ప్రధానితో మా దేశ అధ్యక్షులు అనేక అంశాలలో



సహకరించుకునేందుకు సంతకాలు చేసుకున్నారు. యూరోపియన్, ఇండియా మధ్య మంచి స్నేహ

2లో

## ఏపీ కేబినెట్ భేటీ.. పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చ

ై ఓ నిర్ణయం తీసుకోనుంది. విజయనగరం జిల్లా రాంబద్రపురం మండలం కొట్టకి గ్రామంలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ప్లాంట్‌పై చర్చించనున్నారు. ఆయిల్ పామ్ రైతులకు మద్దతు ఉ విలువ జోడింపు పరిశ్రమకు ప్రోత్సాహం ఇచ్చేలా ఓ నిర్ణయం తీసుకోనుంది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, డోజ్కో ఇండియా, వీఎస్ఆర్ సర్కన్ ఇండస్ట్రీస్‌కు అదనపు భూమి కేటాయింపుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వనుంది. అలాగే, భూమి ధర చెల్లింపుకు గడువు పొడిగింపుపై (జూలు) చర్చించనున్నారు.

గ్రీన్‌ఫీల్డ్ తయారీ యూనిట్ ఏర్పాటుపై..

మంత్రి మండలి నిర్ణయంతో ఇప్పటికే ఉన్న పెట్టుబడుల గ్రౌండింగ్‌కు వేగం పెరగనుంది. షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ భారీ పెట్టుబడి ప్రాజెక్టుకు ఎస్ఐపీబీ ఆమోదం తెలపనుంది. కడప జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ తయారీ యూనిట్ ఏర్పాటుపై చర్చించనున్నారు. ఇందుకు గానూ పెట్టుబడి విలువ రూ.4,914 కోట్లు ఖర్చుచేయనుంది. గ్రీన్‌ఫీల్డ్ తయారీ యూనిట్ ద్వారా 5,000 మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను ప్రభుత్వం కల్పించనుంది. విద్యుత్, రహదారి, ఇండస్ట్రీయల్ వాటర్ వంటి మౌలిక సదుపాయాలకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక మద్దతు ఇవ్వనుంది. రామ్‌కో సిమెంట్స్ లిమిటెడ్ పెట్టుబడి ప్రతిపాదనకు ఎస్ఐపీబీ సిఫారసులకు ఆమోదం తెలపనుంది.

## మంత్రులకు లోకేష్ కీలక సూచనలు

రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రజలకు ఎంత ప్రయోజనం చేకూర్చా మన్నదే కూటమి ప్రభుత్వ విధానమని తేల్చిచెప్పారు. వైసీపీ కుట్రలను పార్లమెంట్ వారీగా నేతలు సమర్థంగా తిప్పికొట్టాలని, పార్లమెంట్ కేంద్రాల్లో నేతలు ఏకతాటిపైకి వచ్చి వైసీపీ అసత్య ప్రచారాలకు ధీటుగా బదులివ్వాలని మంత్రి సూచించారు.

మంత్రులు ప్రజావేదికలో తమకు వచ్చే ఫిర్యాదులు పరిష్కారమయ్యేలా బాధ్యత తీసుకోవాలని చెప్పారు. తమ తమ శాఖలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి మంత్రులు చొరవ చూపాలని ఆదేశించారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చేందుకు ఇన్‌ఛార్జి మంత్రులు పనిచేయాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

## 'అమరావతి-ఆవకాయ్ణ ఉత్సవాలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు

సంబంధాలు ఎంతో గొప్పగా సాగుతున్నాయి. ఇండియన్ సినిమాలు అనగానే ఆర్ఆర్ఆర్ మూవీలోని 'నాటు నాటు' సాంగ్ ఎంతో పాపులర్ అయ్యాయి. ఇప్పటికీ మా దేశ ప్రజలు ఆ సాంగ్‌కి స్టెప్పులేస్తూ ఎంజాయ్ చేస్తారు. కూచిపూడి నృత్యానికి ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అమరావతి- ఆవకాయ ద్వారా అనేక అంశాలను ఒక చోట ప్రదర్శించడం అద్భుతం' అని అన్నారు.

ఈ ఉత్సవంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ.. 'విజయవాడలోని ఆహ్లాదకరమైన ప్రకృతి, గలగలా పారే కృష్ణమ్మ తీరాన 'అమరావతి-ఆవకాయ్ణ ఉత్సవాలు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఘనంగా ప్రారంభించారు. ఈ మూడు రోజులు నృత్యాలు, సాహిత్యం వంటి అంశాలపై అనేక ప్రదర్శనలు నిర్వహిస్తాం. రాష్ట్రం నుంచే కాదు.. ఇతర రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు ఈ కార్యక్రమానికి తరలి వచ్చే అవకాశం ఉంది. క్రియేటివ్ ఎకానమీ పెంచుకోవాలంటే టూరిజం అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్నారు. సీఎం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుంది. పిఠాపురంలో సంక్రాంతి ఉత్సవాల వల్ల ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాలేకపోయారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను ఆనందంగా తిలకించి ఆస్వాదించాలని కోరుతున్నాను' అని అన్నారు.

## జగన్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి ఆగదని స్పష్టం చేసిన మంత్రి నారాయణ

రాష్ట్రానికైనా ఒకే రాజధాని ఉంటుంది. ప్రతి జిల్లాకు జిల్లా హెడ్‌క్వార్టర్ ఉంటుంది. ఈ వాస్తవాన్ని మరిచి జగన్ మాట్లాడుతున్నారు. ఇదే తీరుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే, ఆయనకు ఇప్పుడున్న 11 సీట్లు కూడా సున్నాకు పడిపోతాయి అని మంత్రి నారాయణ హెచ్చరించారు.అమరావతి నిర్మాణ ప్రణాళికను వివరిస్తూ, రాబోయే ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు, రెండున్నరేళ్లలో లేఅవుట్ రోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. మూడేళ్లలో ఐకానిక్ భవనాల నిర్మాణం కూడా పూర్తవుతుందని, రాజధాని పనులు వేగవంతంగా ముందుకు సాగుతున్నాయని ఆయన భరోసా ఇచ్చారు.

## సెలవులకు వెళ్లే వారిని హెచ్చరించిన జిల్లా ఎస్పీ

సురక్షతమైన ప్రదేశాల్లో భద్రపరుచు కోవాలని సూచించారు. పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆ ఇంటిపై నిరంతర నిఘా ఏర్పాటు చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన డి.ఎస్.పి జగదీష్.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం** పల్నాడు జిల్లా,దుర్గి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి తిరుణాల మహోత్సవాలను పురస్కరించుకొని దుర్గిలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గురజాల డిఎస్పి జగదీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డి.ఎస్.పి జగదీష్,కారంపూడి సిఐ శ్రీనివాసరావు,దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ లకు జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. అధికారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులి హారి,తోటకూర శ్రీనివాసరావు,భీమ అమరయ్య,వెలుదండి గోపాల్ రావు,సురే వెంకటేశ్వర్లు,చలువాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలు రాతిపై చెక్కిన శిల్పాలు కావు.

ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. విబ్ జీ రామ్ జీ పథకంపై ప్రతిపక్షలు ఉద్దేశపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. చట్టాలు రాతిపై చెక్కిన శిల్పాలు కావని అందరూ గుర్తించాలని పేర్కొన్నారు. రాజ్యాంగంలో కూడా అనేక సవరణలు చేసుకున్నామని ప్రస్తావించారు. ఇవాళ (గురువారం) రాజ మండ్రిలో పురందేశ్వరి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పురందేశ్వరి.

## మంత్రి పార్థసారధి ఘాటు విమర్శలు!

విమర్శించారు. మాట మార్చడం, మడమ తిప్పడం జగన్ లక్షణమని ఆయన ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలోని విద్యుత్ ఛార్జీల పెంపు మరియు ట్రూఅప్ ఛార్జీలపై జగన్ చేస్తున్న విమర్శలను కూడా మంత్రి తిప్పికొట్టారు. అసలు ట్రూఅప్ ఛార్జీల ప్రతిపాదనలు పుట్టిందే జగన్ హయాంలో అని, దాదాపు రూ.12,700 కోట్ల భారాన్ని ప్రజలపై వేయాలని డిస్కమ్‌లు ప్రతిపాదించింది గత ప్రభుత్వ కాలంలోనేనని స్పష్టం చేశారు. తాము ఆ తప్పులను సరిదిద్దుతుంటే, బురద జల్లడమే పనిగా జగన్ పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన చరిత్ర జగన్ సొంతమని మంత్రి ఘాటుగా విమర్శించారు.

అమరావతిని గ్రాఫిక్స్ అని, ముంపు ప్రాంతమని గతంలోనూ ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు అవే అబద్ధాలను వల్లె వేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేయాలని చూస్తున్నారని మంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అడ్డుపడటమే లక్ష్యంగా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోందని, ఇలాంటి ప్రగల్భాలు పలికే వారికి ప్రజలు ఇప్పటికే సరైన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జగన్ అమరావతిపై తన సంకుచిత స్వభావాన్ని వీడాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సహకరించాలని పార్థసారథి డిమాండ్ చేశారు.

## బైక్ నుండి పడి వ్యక్తం మృతి.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి.పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది.స్పీడ్ బ్రేకర్ దాటుతున్న సమయంలో బైకు అదుపు తప్పి కింద పడటంతో వల్లేబోయిన నాసరయ్య (50 సం:లు) తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు గమనించి ఆసుపత్రికి తరలించెందుకు ప్రయత్నించినా అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిసింది.మృతుడికి ముగ్గురు సంతానం,మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.


## అన్నం పరబ్రహ్మ స్వరూపం.

**బిక్కవోలు క్రైం కౌంటర్ జనవరి 8** తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామస్తులు చింతా అమ్మి రెడ్డి ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అది ఆకలితో ఉ న్నవారికి పెడితే అ పరమేశ్వరుడికి సేవ చేసినట్లే అని ఈ సందర్భంగా అమ్మి రెడ్డి అన్నారు. కె అర్ కె ట్రస్ట్ ద్వారా జరిగే ఈ అన్నదాన కార్యక్రమం ఎంతోమంది ఆసరా లేనివారికి ఆకలి తీరుస్తుంది అని దానికి సాయంగా నిలవడం తన బాధ్యత గా భావిస్తున్నానని అమ్మిరెడ్డి తెలిపారు. జీవితం చివరి అంకంలో ఆసరా లేక భోజనాలకి ఇబ్బందిపడే వారికి కడుపునిండా భోజనం పెట్టడడం, ఎక్కడో ఉండి వేవలేని పరిస్థితిలో ఉన్నవారికి క్యారెజీలు పంపి ఆకలి తీర్చడం ప్రతీ రోజూ నిర్వహిస్తూఉన్నామని, దాతల సహకారం తో చేస్తున్న ఈ అన్నదానం లో ఎందరో ఆకలి తీర్చుకొంటూ ఉన్నారని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలిపారు. ఈ అన్నదాన యజ్ఞం కి చింతా అమ్మిరెడ్డి కుటుంబం ఎంతో అండగా నిలిచారాని అనేక పర్యాయాలు ఈ అన్నదానకార్యక్రమం చేపట్టి ఎంతోమంది కి ఆకలి తీర్చారని కృష్ణా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని అమ్మి రెడ్డి కుటుంబం ను ఆశీర్వదించారు.



## భర్త ఘాతుకం భార్య పై కత్తితో పొడిచి హత్యా యత్నం.??







**పెద్దవడుగూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 8 రిపోర్టర్ సి. రాము :** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు,మండలం భీముని పల్లి గ్రామంలో ఈనెల 4వ తారీఖున జక్కిరెడ్డి మాధవి అనే మహిళ్‌పై భర్త జక్కిరెడ్డి చిన్న ఈశ్వర్ రెడ్డి కత్తితో పొడిచి హత్యాయత్నం చేశాడు. ఆ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు లో భాగంగా ముద్దాయి గురించి పోలీసులకు రాబడిన సమాచారం మేరకు నిన్నటి దినం భీముని పల్లి గ్రామంలో అతని ఇంటి వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి భార్యను పొడవడానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకుని రిమాండ్ పంపించినట్లు పెద్దవడుగూరు, ఎస్సై ఆంజనేయులు.తెలియజేశారు.


## ఎమ్మెల్యే గారి బాటే నా బాట గంగారావు





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ఎమ్మెల్యే బాటే నా బాట అంటున్నా గుంజ గంగారావు పెదకూరపాడు నియోజకవర్గంలోని బెల్లంకొండ మండలంలో చంద్రాజుపాలెం గ్రామం నుండి వన్నాయపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపు ల ముసకపోయి ఉన్న పిచ్చి కంపను బెల్లంకొండ ఎస్సై గోపి సహకారంతో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షలు చంద్రాజుపాలెం గ్రామానికి చెందిన గుంజా గంగారావు సొంత ఖర్చులతో గురువారం తొలగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిచ్చి కంపతో రోడ్డంతా ప్రయాణికులకు ఇబ్బంది కలుగజేయడం చూసి ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బాటలో ప్రజలకు మేలు చేయాలని గంగారావు నిర్ణయించుకున్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన డి.ఎస్.పి జగదీష్.



**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి పులిమెల మాణిక్యం**

పల్నాడు జిల్లా,దుర్గి శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి తిరుణాల మహోత్సవాలను పురస్కరించుకొని దుర్గిలో జనసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గురజాల డిఎస్పి జగదీష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డి.ఎస్.పి జగదీష్, కారంపూడి సిఐ శ్రీనివాసరావు,దుర్గి ఎస్సై సుధీర్ కుమార్ లకు జనసేన నాయకులు ఘన స్వాగతం పలికారు. అధికారులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులి హారి,తోటకూర శ్రీనివాసరావు,భీమ అమరయ్య,వెలుదండి గోపాల్ రావు,సురే వెంకటేశ్వర్లు,చలువాది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





కాకినాడ జిల్లా... పిఠాపురం...

క్రైమ్ కౌంటర్ న్యూస్...సంబరాల్లో భాగంగా పిఠాపురంలో ఈ నెల 9 నుంచి మూడు రోజుల పాటు జరగనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరుకానున్న నేపథ్యంలో గురువారం ఉదయం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్.. అధికారులతో కలిసి ఆయా శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు.

తొలుత ఆయన పిఠాపురం రోడ్డు భవనాల అతిథి గృహం నుంచి కుక్కుటేశ్వర స్వామి దేవాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం మీదుగా రోడ్డు మార్గంలో కాలి నడకన సంక్రాంతి సంబరాలు జరగనున్న ఆర్ .ఆర్.బి.హెచ్ఆర్ కళాశాల గ్రౌండ్ కు ట్రైల్ వాక్ నిర్వహించారు. అక్కడ జరుగుతున్న సభా వేదిక, స్టాల్స్, సాధరణ ప్రజలు, వీఐపీ ప్రవేశించే మార్గం, పీఏ సిస్టం ఇతర ప్రదేశాలను పరిశీలించారు. అక్కడ నుంచి పాడా కార్యాలయానికి చేరుకుని, రానున్న మూడు రోజులు పాటు అధికారులు నిర్వర్తించాల్సిన విధులపై ఆయా శాఖల అధికారులకు ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అబశ్రీశ్రీ.. పిఠాపురంలో శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు జరుగునున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు విజయవంతం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ఆర్ఆర్బీహెచ్ఆర్ కళాశాల మైదానానికి చేరుకుని పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలు లాంచనంగా ప్రారంభిచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు, ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ, ఆర్ అండ్ బీ ఎస్ఈ జీ.కాంతు, పాడా పీడీ ఎ.శ్రీనివాసరావు, సమాచార పౌర సంబంధాల శాఖ ఏఈఐఈ సీ.బాబురావు, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : గురువారం కోసూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవిత బీమా యోజన పథకాలపై పంచాయతీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, డ్వాక్రా వివోఏలకు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో జి. రవికుమార్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ప్రతి విలేజ్ నందు డోర్ టు డో తిరిగి అధికారులు ప్రతి ఒక్కరూ భీమా నమోదు చేయించవలసిందిగా ఎంపీడీవో తెలియజేశార అందరూ సమన్వయముతో కార్యక్రమమును విజయవంతం చేయవలసిందిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో , షేక్ మహబూబ్ సుభాని, ఎం జి ఓ జిఎస్డబ్ల్యూఎస్ వారు, కార్యాలయ పరిపాలన అధికారి ఎస్ రాధా రమణ, బి వెంకటేశ్వరరావు, ఏపీఓ ఎన్జీఎన్ఆర్ఇజిఎస్ ఏపీఎం ఏపిఎం వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక ప్రగతి కోసం తాను తెచ్చిన డ్వాక్రా వ్యవస్థ దేశానికే ఆదర్శమన్న సీఎం



అమరావతి, జనవరి 08 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడాలనే సదుద్దేశంతో 30 ఏళ్ల క్రితం తాను ప్రారంభించిన డ్వాక్రా వ్యవస్థ, నేడు దేశానికే ఆదర్శంగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పొదుపు సంఘాల ద్వారా మహిళలు సాధించిన ఆర్థిక స్వావలంబన చూస్తుంటే తనకు ఎంతో గర్వంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గురువారం గుంటూరులో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సరస్ మేళా 2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.అనంతరం జరిగిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలను చూస్తే నా గుండె గర్వంతో ఉప్పొంగుతుంది. 30 ఏళ్ల క్రితం మహిళలు సమావేశాల కోసం బయటకు వస్తే ఎగతాళి చేసిన వారే, ఇప్పుడు వారి ప్రగతిని చూసి అభినందిస్తున్నారు. ఈ రోజు డ్వాక్రా సంఘాలు తిరుగులేని వ్యవస్థగా రికార్డు సృష్టించాయి. రాష్ట్రంలో కోటీ 13 లక్షల మంది డ్వాక్రా మహిళలు రూ. 26 వేల కోట్ల నిధిని, రూ. 5,200 కోట్ల కార్పస్ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవడం వారి పట్టుదలకు నిదర్శనం. 2024–25 ఆర్థిక సంవత్సరంలోనే రూ. 46,590 కోట్ల బ్యాంకు రుణాలు పొందారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు అని వివరించారు. ఈ ప్రదర్శన మినీ ఇండియాను తలపిస్తోందని, పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. దేశ రాజధానిలో జరిగే ఇలాంటి కార్యక్రమాన్ని రాష్ట్రానికి తీసుకొచ్చిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు అభినందించారు.తెలుగుదేశం పార్టీకి ఆడబిడ్డలతో ఉన్నది ప్రత్యేక అనుబంధమని చంద్రబాబు గుర్తుచేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆనాడే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, వారి ఉన్నత విద్య కోసం తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించానన్నారు. రాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా, 24 లక్షల మంది మెప్మా సంఘాల సభ్యులున్నారని తెలిపారు.తాను ఇచ్చిన ఐటీ పిలుపుతో ఎంతోమంది ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, ఇప్పుడు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే 93 వేల మంది సూక్ష్మ, చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా మారారని, డ్వాక్రా మహిళలు విదేశాలకు వెళ్లి శిక్షణ ఇచ్చే స్థాయికి ఎదిగారని కొనియాడారు.ముఖ్యమంత్రి అంటే పెత్తందారు కాదని, ప్రజలకు సేవ చేసే సేవకుడని చంద్రబాబు అన్నారు. తమ కూటమి ప్రభుత్వం సంక్షమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందని తెలిపారు. 'తల్లికి వందనం' కింద ఏటా రూ.10,090 కోట్లను 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తామని, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. 'దీపం' పథకం కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామన్నారు. 'సంజీవని' కార్యక్రమంతో రాష్ట్రంలోని ఐదు కోట్ల ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తామని, పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, స్త్రీ నిధి పథకం కింద డ్వాక్రా సంఘాలకు రూ. 1,375 కోట్ల చెక్కును, సెర్ప్ ద్వారా మరో రూ. 2,171 కోట్ల రుణాలను సీఎం పంపిణీ చేశారు. చేనేత వస్త్రాల స్టాల్స్‌ను సందర్శించిన ఆయన, తన అర్ధాంగి భువనేశ్వరి కోసం ఒక చీరను కొనుగోలు చేశారు. తన భర్త అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఓ మహిళ విన్నవించుకోగా, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తక్షణమే రూ. 6 లక్షలు మంజూరు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.



సేల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసిన్స్ సొసైటీ మేళా కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి సాదర స్వాగతంపలికిన సత్తెనపల్లి శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మ నారాయణ గారు

# రైతు నేస్తంపె పురస్కారాలకు పెద్దవడుగూరు రైతు ఎంపిక

పెద్దవడుగూరు క్రైమ్ కౌంటర్ న్యూస్ జనవరి 8 రిపోర్టర్ సి. రాము :రైతునేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉత్తమ రైతులకు సంబరాల్లో భాగంగా గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీ లో జరిగే కార్యక్రమం కు పెద్దవడుగురు కు చెందిన రైతు సుంగిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వారు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయాన్ని వ్యాపారంగా మార్చడం ద్వారా ఆదాయాన్ని పొందేలా మార్గనిర్దేశం చేశారు, అలాగే వ్యవసాయ రంగంలో కృషి చేసిన వారికి పురస్కారాలు అందించారు. ఫౌండేషన్ సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ ఇస్తూ, రైతులకు ప్రభుత్వ పథకాలపై రైతుభరోసా వంటివి అవగాహన కల్పిస్తూ, వ్యవసాయం, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తోంది అని తెలియజేశారు.




# అందరివాడు బ్రహ్మయ్య బిజెపి నాయకులు





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : జననేత, మృదు స్వభావి, మానవతావాది, అందరివాడు బ్రహ్మయ్యని తుళ్లూరు మండల బిజెపి అధ్యక్షలు హేమ సుందర్ గురువారం అన్నారు. గుంటూరు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సభ్యుడిగా ఇటీవల బ్రహ్మయ్య నియమితులైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తుళ్లూరు మండలం ఆధ్వర్యంలో అభినందిస్తున్న భారతీయ జనతా పార్టీ తుళ్లూరు మండల అధ్యక్షడు లక్ష్మనారాయణ , హేమ సుందర్ , తొండపు శివరాం, గుప్తా ,రాము , దండే కిషోర్ , జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు , సురేంద్ర, రమణయ్య , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# ఎనిమిది మంది ఉపాధ్యాయులకు చార్జి మెమోలు



క్రైమ్ కౌంటర్ న్యూస్, గొలుగొండ, జనవరి 8 గొలుగొండ, నర్సీపట్నం మండలాల్లో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఎనిమిది మంది ఉపాధ్యాయులకు, ఒక ఎంఆర్‌పీకి జిల్లా విద్యా శాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు చార్జిమెమోలు జారీ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఇన్‌చార్జి ఎంఈవో ఓ.సత్యనారాయణ గురువారం వెల్లడించారు. ఆయా ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న జి.దాసు, కె.బాలకృష్ణ (గొలుగొండ), శ్రీపాద లక్ష్మనరసింహం (చోద్యం), జి.శ్రీరామ్మూర్తి (పోలవరం), నల్లబెల్లి చిట్టితల్లి (కొత్తఎల్లవరం), ఏ.రమణమూర్తి (లింగంపేట), నర్సీపట్నం మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కురుసా వెంకటరమణ, డి.గోపీనాథ్ ఈ నెల 6వ తేదీన పాఠశాలలు నడిచే సమయంలో గొలుగొండ మండల విద్యా శాఖ అధికారి కార్యాలయానికి వచ్చారు. వీరు ఎంఆర్‌పీ నూకరాజుతో వాదనకు దిగారు. దీంతో ఎనిమిది మంది ఉపాధ్యాయులు, ఒక ఎంఆర్‌పీకి డీఈవో మెమోలు జారీ చేశారు. వీటిపై వివరణ ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# సినిమా



## తెలుగు బ్రాహ్మీన్ అయిన ఇంద్రజ.

నటి ఇంద్రజ గతంలో ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో తన ఇంటర్ ఫెయిత్ మ్యారేజ్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తాను ఒక తెలుగు బ్రాహ్మిణ్‌నని, ముస్లిం అయిన తన భర్తను పెళ్లి చేసుకోవడానికి గల కారణం గురించి అడిగిన ప్రశ్నకు, మనసు చూసి మాత్రం ఇది జరిగిందని.. ఒకరినొకరు ఇష్టపడ్డాక.. అర్థం చేసుకున్నాక పెళ్లి చేసుకున్నట్లు తెలిపారు. మతం చూసి, కులం చూసి పెళ్లి చేసుకోవడం జరగదని, తమ వేవ్‌లెంగ్త్ సరిపోవడంతోనే తాము పెళ్లి చేసుకున్నామని ఇంద్రజ స్పష్టం చేశారు. ఇంద్రజ, ఆమె భర్త ఆరు సంవత్సరాల పాటు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. కేవలం పరిచయం అయిన వెంటనే వివాహం చేసుకోలేదని, ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతే, జీవితంలో ఒకరికొకరు పూర్తి సపోర్ట్ సిస్టమ్‌గా ఉండగలరని నమ్మకం కుదిరిన తర్వాతే వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నామని ఆమె వివరించారు. ఇది ఇద్దరిలోనూ కలిగిందని, అలా ఒక రోజు చెన్నైలో వివాహం చేసుకున్నారని ఇంద్రజ చెప్పారు.ఇంద్రజ భర్త వృత్తిపరంగా రచయిత. యాడ్ ఫిల్మ్‌మేకర్‌గా పనిచేస్తారు. ఆయన యాడ్ ఫిల్మ్స్, సీరియల్స్‌లో నటించారు కూడా. ఇవి మాత్రమే కాకుండా వారికి కుటుంబ వ్యాపారం కూడా ఉంది. ఇంద్రజ వాళ్ల మామగారిది గవర్నమెంట్ ఎక్స్‌పోర్ట్స్ వ్యాపారం. సౌత్ ఈస్ట్ ఏషియన్ కంట్రీస్‌కు కార్గో సప్లై చేస్తుంటారు. తన సినిమాల ఎంపిక విషయంలో తన భర్త పాత్ర గురించి మాట్లాడుతూ, ఆయన మంచి రచయిత అని, ఏదైనా కథ ఉంటే చెబుతారని వెల్లడించారు. తాను చేసే సినిమాలు, పాత్రల గురించి అడిగితే ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేస్తారని, "ఇది బాగుంటుందా, ఇది సూట్ అవుతుందా" అని అడిగితే మాత్రమే సలహా ఇస్తారని ఇంద్రజ పేర్కొన్నారు. కానీ "ఇది చెయ్యి, ఇది చేయకూడదు" అని మాత్రం ఎప్పుడూ చెప్పరని, తన పనిలో ఆయన అంతవరకు జోక్యం చేసుకోరని నటి ఇంద్రజ వివరించారు. వారి బంధం పరస్పర గౌరవం, మద్దతుపై ఆధారపడి ఉందని ఆమె మాటల్లో స్పష్టమైంది.





## ఈ సూపర్ ఫుడ్స్ తీసుకుంటే మీ కిడ్నీలకు ఢోకా ఉండదు!

మూత్రపిండాలు మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలు. అవి రక్తాన్ని శుద్ధి చేసి, శరీరంలోని ద్రవ సమతుల్యతను కాపాడుతాయి. మిశ్రమ విషాలను తొలగిస్తాయి. కానీ, మూత్రపిండాలు సరిగ్గా పని చేయకపోతే.. విషపదార్థాలు శరీరంలో ఎక్కువ కాలం మిగులుతాయి, ఇది ఆరోగ్యానికి ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాకు ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా 674 మిలియన్ల మంది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధితో బాధపడుతున్నారు.

అయితే, ఎక్కువగా చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని సహజ ఆహార పదార్థాలు ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచవచ్చు. ఇవి వెంటనే డీటాక్సిఫికేషన్ చేయవు, కానీ నిత్యం తీసుకుంటే మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి.

వెల్లుల్లి వెల్లుల్లి ప్రత్యక్షంగా మూత్రపిండాలకు ఉపయోగపడకపోయినా పరోక్షంగా లాభదాయకంగా ఉంటుంది. ఇది శరీరంలో వాపును తగ్గిస్తుంది, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉప్పు ఎక్కువగా తీసుకోవడం తగ్గించడంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది. పచ్చి లేదా తేలికగా కాల్చిన వెల్లుల్లిని ఉపయోగించడం ఉత్తమం.

ఆపిల్స్ ఆపిల్‌లోని ఫైబర్ పేగుల ద్వారా వ్యర్థాలను తొలగించి మూత్రపిండాలపై భారాన్ని తగ్గిస్తుంది. వీటిలోని పోషకాలు రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, మూత్రపిండాల చిన్న రక్తనాళాలను రక్షంచడంలో సహాయపడతాయి. ఆపిల్ తొక్కతో తినడం ద్వారా అదనపు ప్రయోజనాలు లభిస్తాయి.

కొత్తిమీర శరీరం నుంచి అదనపు సోడియాన్ని తొలగించి మూత్ర ఉత్పత్తిని మెరుగుపరుస్తుంది. దీని వల్ల శరీరంలో ద్రవ సమతుల్యత కాపాడబడుతుంది, మూత్రపిండాల పనితీరు సులభమవుతుంది. విత్తనాలను రాత్రిపూట నానబెట్టి ఉదయం నీటితో త్రాగడం కూడా సహజమైన డీటాక్సిఫికేషన్ విధానం.

కాలీఫ్లవర్ పొటాషియం తక్కువగా ఉండటం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి తక్కువ అవుతుంది. అదే సమయంలో ఫైబర్, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల మూత్రపిండాలు, కాలేయానికి మద్దతుగా పనిచేస్తాయి. సోరకాయ కూడా కిడ్నీల ఆరోగ్యానికి ఎంత అవసరమైన పోషకాలను అందిస్తుంది.

అందుకే, ప్రతిరోజూ ఈ సహజ ఆహారాలను ఆహారంలో చేర్చడం ద్వారా, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచి, శరీరంలో విషపదార్థాల సమతుల్యతను కాపాడవచ్చు.



## ఇంట్లోనే ఉంటుందని లైట్ తీసుకుంటారు..

మునగలో ఎన్నో పోషకాలతోపాటు.. ఔషధ గుణాలు పుష్కలంగా దాగున్నాయి.. మునగ మొక్క, వేర్లు, మునక్కాయలు, ఆకులు, పువ్వులు అన్నీ పవర్‌ఫులే.. అందుకే.. వీటిని రెగ్యులర్ గా తీసుకుంటే.. ఆరోగ్యానికి చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా దాదాపు అన్ని సీజన్లలో లభించే.. మునగలో ఆరోగ్యానికి మేలు చేసే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి.. మునగకాయ, మునగ ఆకులు.. దేనికదే ప్రసిద్ధి.. వీటిని సూప్ గా లేదా.. కూరగా, పప్పులో వేసుకుని తినవచ్చు.. ఇంకా జ్యూస్ గా కూడా తాగొచ్చు.. మునగాకులను ఆయుర్వేదం ప్రకారం.. తీసుకుంటే.. ఎన్నో సమస్యలను దూరం చేయొచ్చంటున్నారు నిపుణులు.. మునగ మొక్క దాని వేర్ల నుండి పువ్వుల వరకు ఔషధ గుణాలతో నిండిన మొక్క అని.. ఇది అనేక వ్యాధులను సులభంగా నయం చేయగలదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

మునగలో ఎన్నో పోషకాలు..

అయితే.. మునగ ఆకులను పోషకాల పవర్‌హౌస్ గాపిలుస్తారు. కేవలం 100 గ్రాముల మునగాకులలో నారింజ కంటే ఏడు రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ ఆకు ఆరోగ్యానికి ఎంత ముఖ్యమో ఇది చూపిస్తుంది. మునగాకులలో మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్లు ఖ, జు కూడా పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. కేలరీలు ఉండవని పేర్కొంటున్నారు.

మునగ ప్రయోజనాలు..

టైఫాయిడ్ జ్వరంతో బాధపడుతుంటే మునగ మొక్క వేర్లను నీటిలో మరిగించి తాగితే ఫలితాలు కనిపిస్తాయి.

తీవ్రమైన తలనొప్పి ఉంటే మునగాకులను బాగా నలిపి తలకు పట్టిస్తే తలనొప్పి క్రమంగా తగ్గిపోతుంది.

మునగ మొక్క వేరు ఆరోగ్యానికి చాలా మంచిది.. మీకు గొంతు నొప్పి ఉంటే, మీరు దాని వేళ్ళతో కషాయం తయారు చేసి, నొప్పి నుండి ఉపశమనం పొందడానికి పుక్కిలించవచ్చు. మీరు దాని ఆకులను నమలడం ద్వారా మీ చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. మీరు శారీరక బలహీనతతో బాధపడుతుంటే, ఈ మునగ మొక్క పువ్వులను నీటిలో మరిగించి త్రాగవచ్చు. ఇది ఆర్థరైటిస్ నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇది మాత్రమే కాదు, ఈ మునగాకు శరీరం లోపల కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుతుందని పేర్కొంటున్నారు.

## 7 వికెట్లు పడినా..

విజయ్ హజారే ట్రోఫీలో ఊహించని అద్భుతం జరిగింది. అసలు గెలుస్తుందన్న ఆశలే లేని స్థితి నుంచి ఒక బౌలర్ బ్యాట్ పట్టి వీరవిహారం చేస్తే ఎలా ఉంటుందో జమ్మూ కాశ్మీర్ ఆటగాడు ఆకిబ్ నబీ చూపించాడు. రాజ్‌కోట్ వేదికగా హైదరాబాద్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో ఆకిబ్ నబీ అసాధ్యమైన విజయాన్ని సుసాధ్యం చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.

ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 50 ఓవర్లలో 268 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించింది. జమ్మూ కాశ్మీర్ బౌలర్ ఆకిబ్ నబీ బౌలింగ్‌లోనూ మెరిశాడు. 10 ఓవర్లలో 56 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టి హైదరాబాద్‌ను కట్టడి చేశాడు. అయితే అసలైన మ్యాజిక్ ఇన్నింగ్స్ రెండో భాగంలో మొదలైంది. లక్ష్య చేధనలో జమ్మూ కాశ్మీర్ ఘోరంగా విఫలమైంది. కేవలం 90 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. హైదరాబాద్ విజయం ఖాయమనుకున్న తరుణంలో ఆకిబ్ నబీ బ్యాట్‌తో సునామీ సృష్టించాడు.

ఎనిమిదో నంబర్ బ్యాటర్‌గా వచ్చిన ఆకిబ్ నబీ.. బౌలర్ లా కాకుండా టాప్ ఆర్డర్ బ్యాటర్ లా రెచ్చిపోయాడు. కేవలం 82 బంతుల్లోనే 114 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 7 భారీ సిక్సర్లు ఉన్నాయి. ఆకిబ్ కు 9వ నంబర్ బ్యాటర్ వంశజ్ శర్మ (69 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి వికెట్ పడకుండా జాగ్రత్త పడుతూనే స్కోరు బోర్డును పరిగెత్తించారు. దీంతో 47.5 ఓవర్లలోనే 7 వికెట్లు కోల్పోయి జమ్మూ కాశ్మీర్ లక్ష్యాన్ని చేరుకుంది.

ఆకిబ్ నబీకి ఇది లిస్ట్-ఏ కెరీర్‌లో తొలి సెంచరీ. గత 35 మ్యాచ్‌ల్లో కనీసం ఒక్క అర్ధ సెంచరీ కూడా లేని ఈ ఆటగాడు, ఏకంగా సెంచరీతో జట్టును గెలిపించడం విశేషం. ఈ అద్భుత ప్రదర్శన ఐపీఎల్ ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్‌కు పెద్ద బూస్ట్ అని చెప్పాలి. ఇటీవల జరిగిన మెగా వేలంలో ఢిల్లీ టీమ్ ఇతనిని 8.4 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. తాను కేవలం బౌలర్ మాత్రమే కాదు, అవసరమైతే మ్యాచ్ ఫినిష్ చేయగల ఆల్ రౌండర్ అని ఆకిబ్ నేటి ఆటతో నిరూపించుకున్నాడు.



## హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ భార్య రేంజే వేరు.

టీమిండియా స్టార్ క్రికెటర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ సతీమణి రితికా సజ్దే వార్తల్లో నిలిచారు. ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో ఆమె ఒక విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. దీని ధర వింటే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. రోహిత్ శర్మ ఐపీఎల్ జీతం కంటే కూడా ఈ ఇంటి ధర చాలా ఎక్కువగా ఉండటం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

ముంబైలోని ప్రభాదేవి ప్రాంతంలో ఉన్న అత్యంత విలాసవంతమైన అహూజా టవర్స్?లో రితికా సజ్దే ఈ కొత్త అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేశారు. దీని మొత్తం ధర రూ.26.30 కోట్లు. కేవలం ఈ ఇంటి రిజిస్ట్రేషన్ కోసమే ఆమె భారీగా ఖర్చు చేశారు. డిసెంబర్ 12, 2025న జరిగిన ఈ లావాదేవీలో రూ.1.31 కోట్ల స్టాంప్ డ్యూటీ, రూ.30,000 రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించినట్లు సమాచారం. ఇది ఒక రెసిడెన్షియల్ బిల్డింగ్ అయినప్పటికీ, అక్కడ ఉండే సౌకర్యాలు మాత్రం ఫైవ్ స్టార్ హోటల్ రేంజ్‌లో ఉంటాయి.

రితికా కొన్న ఈ అపార్ట్‌మెంట్ వైశాల్యం సుమారు 2,760.40 చదరపు అడుగులు. ముంబై లాంటి నగరంలో ఇంత పెద్ద ఫ్లాట్ దొరకడం విశేషం. దీనితో పాటు మూడు కార్లను పార్క్ చేసుకునేందుకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించారు. ఈ ఆస్తిని ఆమె అజింక్య డివై పాటిల్, పూజా అజింక్య పాటిల్ నుంచి కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ప్రభాదేవి ప్రాంతం ముంబైలోని బిజినెస్ హబ్‌లకు, బాంద్రా-వర్లీ సీ లింక్‌కు అతి సమీపంలో ఉండటం వల్ల ఇక్కడ స్థిరాస్తి ధరలు ఆకాశాన్ని తాకుతుంటాయి.ఈ ఇంటి ధరను రోహిత్ శర్మ ఐపీఎల్ జీతంతో పోలుస్తూ నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్‌లో రోహిత్ శర్మ జీతం ఏడాదికి రూ.16 కోట్లు. కానీ రితికా కొన్న అపార్ట్‌మెంట్ ధర అంతకంటే మరో రూ.10 కోట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. రితికా కేవలం రోహిత్ భార్యగానే కాకుండా, స్పోర్ట్స్ మేనేజర్‌గా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో ఆమె కార్నర్‌స్టోన్ స్పోర్ట్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలో పని చేస్తూ పలువురు అగ్రశ్రేణి అథ్లెట్ల బ్రాండ్ ఎండార్స్‌మెంట్లను పర్యవేక్షంచేవారు.

రితికా కొత్త ఇల్లు ఉన్న ప్రభాదేవి ఏరియా వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, సేనాపతి బాపట్ మార్గ్ వంటి ప్రధాన రహదారులకు అనుసంధానించబడి ఉంటుంది. ఇక్కడ నివసించే వారు సెలబ్రిటీలు, బడా పారిశ్రామికవేత్తలే ఉంటారు. రోహిత్ శర్మ, రితికా ఇప్పటికే ముంబైలో ఒక అద్భుతమైన నివాసంలో ఉంటున్నారు.. ఇప్పుడు ఈ కొత్త అపార్ట్‌మెంట్‌ను పెట్టుబడి కోసమా లేక నివాసం కోసమా కొనుగోలు చేశారనేది తెలియాల్సి ఉంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road. Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.